మంథని: లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఫర్టిలైజర్‌సిటీ: కమిషనరేట్‌లో బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీ ఎం శ్రీనివాస్

కోల్‌సిటీ: కార్పొరేషన్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్, అధికారులు

పెద్దపల్లి: బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, కోరుకంటి చందర్, మాజీ జడ్పీటీసీ

- జిల్లా వ్యాప్తంగా ఆచార్య కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పద్మశాలీ సంఘం నాయకులు

ఆదర్శం.. బాపూజీ

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా జరుపుకొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పద్మశాలీ సంఘం నాయకులు బాపూజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతిఒక్కరూ ఆచార్య కొండా లక్ష్మణ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వారు బాపూజీ సేవలను కొనియాడారు.

పెద్దపల్లి: కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

మంథని, సెప్టెంబర్ 27: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ కౌన్సిలర్లు ఆరెపల్లి కుమార్, కాయితీ సమ్మయ్య, నాయకులు గొబ్బూరి వంశీ, మాచీడి రాజు గౌడ్, ఆకుల రాజబాపు, తదితరులు ఉన్నారు.

కమాన్‌పూర్, సెప్టెంబర్ 27: పద్మశాలీ సేవా సంఘం భవనంలో బాపూజీ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ రొంపికుంట మాజీ సర్పంచ్, పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు కుందారపు బాపు, కూచన మల్లయ్య, కొండి అనిల్, తోట మల్లేశ్, తదితరులు ఉన్నారు.

గోదావరిఖని, సెప్టెంబర్ 27: పట్టణంలోని లక్ష్మీనగర్‌లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నూతి తిరుపతి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు కృష్ణవేణి, చల్లా రవీందర్‌రెడ్డి, కాగితం శ్రీనివాస్, జంబోజు భాస్కర్, చింటూ, ఇరుగురాళ్ల శ్రావణ్, మహేందర్, రామరాజు, నాగరాజు, ఓదెలు, వడ్లూరి రాములు, ఆవునూరి వెంకటేశ్, గుర్రం పద్మ, లక్ష్మి, సీత ఉన్నారు.

జీఎం కార్యాలయంలో..

సింగరేణి ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో జీఎం డీ లలిత్‌కుమార్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, ఎస్ఓటూ జీఎం రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, సీఎంఓఏఐ ప్రతినిధి క్రాంతికుమార్, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మీబాయి, సీనియర్ పీవో హన్మంతరావు, తదితరులు ఉన్నారు.

ఓదెల, సెప్టెంబర్ 27: మండల కేంద్రంతోపాటు కొలనూర్‌లో పద్మశాలీ కుల సంఘాల ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పద్మశాలీ సంఘ మండలాధ్యక్షుడు పర్శ రమేశ్, నాయకులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మేరుగు సారంగం, భీష్మాచారి, క్యాతం వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, చిలుక ఆంజనేయులు, శ్రీనివాస్, మధుకర్, మల్లేశం ఉన్నారు.

జూలపల్లి, సెప్టెంబర్ 27: మండల కేంద్రంతోపాటు పెద్దాపూర్‌లో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు మేర్గు రమేశ్, ప్రధాన కార్యదర్శి సిరిపురం సత్యం, ఉపాధ్యక్షులు కోడూరి రాజేశ్వర్, కొండ సత్యనారాయణ, కోశాధికారి మేర్గు కనకయ్య, నేతలు సంబారి ఆంజనేయులు, బైరి భూమయ్య, మణి ఉన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 27: రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సీపీ ఎం శ్రీనివాస్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు రవీందర్, అజయ్‌బాబు, ఆర్ఐ దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, వామనమూర్తి, సంపత్, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి, సంధ్య ఉన్నారు.

రామగిరి, సెప్టెంబర్ 27: సింగరేణి ఆర్జీ–3లో జీఎం సుధాకర్‌రావు, ఏపీఏ ఏరియాలో జీఎం వెంకటేశ్వర్లు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ కార్మిక నాయకులు రామచంద్రారెడ్డి, కోట రవీందర్, ఫైనాన్స్ ఏ జీఎం శ్రీనివాసులు, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, రాజారెడ్డి, సుధాకర్, జనార్దన్‌రెడ్డి, ఐలయ్య, గుర్రం శ్రీహరి, రాజేంద్రప్రసాద్, రాజేశ్వరి ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

అలాగే పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, అధికారులు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక అమర్‌చంద్ కల్యాణ మండపంలో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో బాపూజీ జయంతి నిర్వహించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష అన్నదానం చేశారు. ఇక్కడ పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రాంమూర్తి, ముఖ్య సలహాదారుడు చీకట్ల మొండయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కలిపాక సతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిల రమేశ్, ప్రచార కార్యదర్శి బుర్ర ధనుంజయ, పట్టణాధ్యక్షుడు బత్తుల రమేశ్, ప్రధాన కార్యదర్శి అడిచర్ల స్వతంత్రకుమార్, చిప్ప భాస్కర్ ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 27: సింగరేణి ఆర్జీ–2 ఏరియా జీఎం కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఏఐటీయూసీ కార్యదర్శి జీగురు రవీందర్, ఎస్‌వోటూ జీఎం సంతోష్‌కుమార్, అధికారులు అనిల్‌కుమార్, సురేశ్‌బాబు, ధనుంజయ్, వెంకటరామచంద్ర, భూక్యా దేశాయ్, వేణుగోపాల్, వంశీధర్ ఉన్నారు.

ధర్మారం,సెప్టెంబర్27: మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయ ఆవరణలో పద్మశాలీ సంఘం నేత వొడ్నాల శంకరయ్య, అలాగే పట్టణ వస్త్ర వ్యాపారులు, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా బాపూజీ జయంతి నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్‌పర్సన్ లావుడ్యా రూప్లానాయక్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు డాక్టర్ శ్రీనివాస్, కుంట రాజు పాల్గొన్నారు.

ఎలిగేడు, సెప్టెంబర్27: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పద్మశాలీ సేవా సంఘం నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇక్కడ మండలాధ్యక్షుడు మామిడాల రమేశ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బూర్ల సత్యనారాయణ, గ్రామస్తులు ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 27: పెద్దబొంకూర్‌లో కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, మిట్టపల్లి కనకయ్య, పుట్ట శ్రీనివాస్, కనకయ్య, వేముల రమేశ్, రాజేశం, రమేశ్, రాజేశం, సురేశ్, మల్లేశ్, ఆంజనేయులు, భిక్షపతి, ఆనంద్, జంపయ్య, తిరుపతిగౌడ్ ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్27: పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

పోరాటయోధుడు బాపూజీ: మేయర్

కోల్‌సిటీ, సెప్టెంబర్ 27: ప్రజా ఉద్యమాలే ఊపిరిగా నిజాం వ్యతిరేక పోరాటం నుంచి తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలను చూసిన బహుముఖ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని రామగుండం నగర పాలక సంస్థ మేయర్ డా బంగి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీ జంక్షన్ వద్ద గల బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ పద్మశాలీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేశం, ఆడెపు శంకర్, మండల సత్యనారాయణ, పిట్ట లక్ష్మీనర్సయ్య, కొండ సంపత్, అడిచెర్ల నంబయ్య, నూతి తిరుపతి, మాటేటి శంకర్, బొల్లు లక్ష్మీరాజం, అనుమ భద్రయ్య, మల్లేశం, కమలాకర్, సాంబమూర్తి, మేరగు రాజు, మహేందర్, రమేశ్, చక్రపాణి పాల్గొన్నారు. అలాగే నగరపాలక సంస్థ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి మేయర్ అనిల్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆదర్శప్రాయుడు.. లక్ష్మణ్‌బాపూజీ: ఎమ్మెల్యే

పెద్దపల్లి, సెప్టెంబర్27: ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన ఆదర్శప్రాయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ అధికారులు డాక్టర్ ప్రమోద్‌కుమార్, రౌఫ్‌ఖాన్, సురేశ్, నాయకులు వేముల రామ్మూర్తి, ప్రకాశ్‌రావు, శ్రీమాన్, శంకర్, రాజేశ్, మహేందర్ ఉన్నారు.

సుల్తానాబాద్, సెప్టెంబర్ 27: సుల్తానాబాద్‌లో పద్మశాలీల ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు వేముల రాంమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిల రమేశ్, ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, తదితరులు ఉన్నారు.

చెన్నైలో మాజీ ఎమ్మెల్యేలు..

పెద్దపల్లి, సెప్టెంబర్ 27: బీసీ కులగణనపై సమగ్ర అధ్యయనం చేసేందుకు పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ నాయకులు చెన్నై వెళ్లారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, కోరుకంటి చందర్, ఓదెల మాజీ జడ్పీటీసీ గంట రాములుయాదవ్, తదితరులు శుక్రవారం చెన్నైలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

జూలపల్లి, సెప్టెంబర్ 27: సహకార సంఘం అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పిలుపునిచ్చారు. జూలపల్లిలోని గోల్డెన్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ కొంజర్ల వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరుకాగా, పాలకవర్గ సభ్యులు, రైతులు సన్మానించారు. ఇక్కడ ధూళికట్ట చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, వైస్‌చైర్మన్ తోట ముత్తులింగం, జిల్లా సహకార శాఖ అధికారి రామ్మోహన్‌రావు, ఏవో ప్రత్యూష, డైరెక్టర్లు గడ్డం నర్సింహారెడ్డి, గుమ్మడి శంకర్, పొట్టాల బీరయ్య, కొమ్మ ఐలయ్య, మద్దెల స్వామి, ఉయ్యాల వెంకటేశ్, బొజ్జ కనకయ్య, కూసుకుంట్ల సోని, సంకెండ్ల కనకమ్మ, సీఈవో గీస సురేశ్, తదితరులు ఉన్నారు.

కమర్షియల్ ప్రాపర్టీ ట్యాక్స్ పెంపునకు చర్యలు

పెద్దపల్లి, సెప్టెంబర్27: పట్టణంలోని కమర్షియల్ దుకాణాలను గుర్తించి, వాటి ప్రాపర్టీ ట్యాక్స్ రివిజన్ చేసి నిబంధనల ప్రకారం ట్యాక్స్ పెంపుదల ప్రక్రియ రెండు నెలల్లో పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, తదితర అంశాలపై శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. అనంతరం గౌరెడ్డిపేట దగ్గరలోని మున్సిపల్ డంప్‌యార్డ్, వ్యవసాయ మార్కెట్‌లో నిర్మాణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్ మోడ్రన్ మార్కెట్, ఎస్సీ బాలికల హాస్టల్‌లో అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, ఏఈ సతీశ్, టీపీఎస్ వినయ్, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పట్టణాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

మంథని, సెప్టెంబర్ 27: మంథని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. వరల్డ్ టూరిజం డే సందర్భంగా స్వచ్ఛతా హీ సేవలో భాగంగా స్థానిక శ్రీ మహాలక్ష్మి దేవాలయం వెనుక గల రావుల చెరువు పరిసరాలను శుభ్రం చేయించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఇన్‌చార్జి కమిషనర్ మనోహర్, కౌన్సిలర్ వీకే రవి, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర, శంకర్, హన్మంతు, విజయలక్ష్మి పాపారావు, సిబ్బంది ఉన్నారు.

అవసరమైన పరీక్షలు చేయండి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 27: వైరల్ జ్వరాలను నియంత్రించేందుకు గానూ దవాఖానకు వచ్చే రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఇక్కడ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆర్జీ-1లో టీబీజీకేఎస్ ఫిట్ కమిటీ నియామకం

గోదావరిఖని, సెప్టెంబర్ 27: రామగుండం డివిజన్ 1లో జీడీకే 2, 2ఏ, ఓసీపీ 5కు గానూ టీబీజీకేఎస్ ఫిట్ కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. ఆర్జీ–1 ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కమిటీకి టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి హాజరై ప్రకటించారు. ఫిట్ సెక్రటరీగా అడ్డగట్ల గోపి, అసిస్టెంట్ సెక్రటరీగా పెండ్రు వెంకట్‌రెడ్డి, కోశాధికారి రౌతు లక్ష్మీనారాయణ, ఏ రిలే ఇన్‌చార్జిగా నూతి రాజ్‌కుమార్, సీ రిలే ఇన్‌చార్జిగా ఓజ్జా రాములు, ఫీడర్ సెక్షన్ ఇన్‌చార్జిగా మెరుగవేని శ్రీనివాస్, వర్క్‌షాప్ ఇన్‌చార్జిగా బెల్లంకొండ ముత్యంరావు, సభ్యులుగా గుర్రాల అశోక్, ఖజా మొయినొద్దీన్, చుక్కల శ్రీనివాస్, సుంకరి ప్రతాప్ ఉన్నారు. కమిటీ సభ్యులను కాలరీ మేనేజర్ అనిల్ గబాలేకు పరిచయం చేసుకున్నారు.

సింగరేణి స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్

గోదావరిఖని, సెప్టెంబర్ 27: గోదావరి నది పరీవాహక ప్రాంతంలో శుక్రవారం సింగరేణి ఆర్జీ–1 ఆధ్వర్యంలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించారు. గోదావరి నది సమీపంలో చెత్తాచెదారాన్ని తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఇక్కడ ఎస్ఓటూ జీఎం రామ్మోహన్, ఏఐటీయూసీ ప్రతినిధి రంగు శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఎజీఎం ఐఈడీ ఆంజనేయులు, సర్వే అధికారి ప్రభాకర్, సీనియర్ పీవో హన్మంతరావు, అశోక్‌రావు, దుర్గాప్రసాద్ ఉన్నారు.

చిల్లపల్లిని సందర్శించిన జాయింట్ కమిషనర్

మంథని రూరల్, సెప్టెంబర్ 27: చిల్లపల్లి గ్రామాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు అధికారులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఫ్రెండ్లీ ఉమెన్ పంచాయతీ అవార్డుల ఎంపిక కోసం ఈ గ్రామాన్ని గతంలో అధికారులు ప్రతిపాదించగా, జాయింట్ కమిషనర్ సందర్శించినట్లు డీపీవో తెలిపారు. ఇక్కడ డీపీవో వీరబుచ్చయ్య, డీఎల్‌పీవో సతీశ్, ఎంపీడీవో పూర్ణచందర్, ఎంపీవో శేషయ్య సూరి, కార్యదర్శి రాంకిశోర్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూముల సర్వే ప్రారంభం

ధర్మారం, సెప్టెంబర్ 27: కలెక్టర్ కోయశ్రీహర్ష ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు శుక్రవారం ఖిలావనపర్తి శివారులోని ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను ప్రారంభించారు. తహసీల్దార్ ఎండీ ఆరీఫొద్దీన్ ఆధ్వర్యంలో ఈ సర్వే చేపట్టారు. ఇక్కడ ఆర్ఐ–2 ఎన్ స్వరూప, మండల సర్వేయర్ ఎం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్

సుల్తానాబాద్, సెప్టెంబర్ 27: కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వుల మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఏ వెంకటేశ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వెంకటేశ్‌కు సుల్తానాబాద్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పజెప్పడంతో శుక్రవారం విధుల్లో చేరారు.

బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సమీక్ష

రామగిరి, సెప్టెంబర్ 27: రాబోయే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండలంలో ఏర్పాట్లపై ప్రత్యేకాధికారి వీరబుచ్చయ్య అధికారులతో సమీక్షించారు. ఈ మేరకు శుక్రవారం మండల స్థాయి అధికారులు సమావేశం నిర్వహించారు. ఇక్కడ ఎంపీడీవో శైలజారాణి, తహసీల్దార్ రామచంద్రరావు, డీఎల్‌పీవో సతీశ్‌కుమార్, ఎంపీవో ఉమేశ్, మెడికల్ ఆఫీసర్ ప్రదీప్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శృతి, ఇరిగేషన్ ఏఈ రమేశ్, వెటర్నరీ డా దుర్గాప్రసాద్ ఉన్నారు.

ఉన్నత విద్యలో రాణించాలి

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 27: సింగరేణి సంస్థ ఉద్యోగుల పిల్లలు ఉన్నత విద్యలో రాణించాలని ఆర్జీ–2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సూచించారు. శుక్రవారం ఓసీపీ–3లో ఈపీ ఆపరేటర్‌గా పని చేస్తున్న ముదాం సత్యనారాయణ కుమారుడు రాహుల్‌కు రూ.3.35లక్షల ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెక్కును అందజేశారు. ఇక్కడ గుర్తింపు సంఘం డివిజన్ కార్యదర్శి జీగురు రవీందర్, అధికార ప్రతినిధి అనిల్ కుమార్, తదితరులు ఉన్నారు.

పెరటి కోళ్ల పెంపకం లాభదాయకం

రామగిరి సెప్టెంబర్ 27: వ్యవసాయంతోపాటు పెరటికోళ్లు పెంపకం రైతులకు లాభదాయకంగా ఉంటుందని కొండాలక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం డైరెక్టర్ డీఈ విజయ, రామగిరిఖిల్లా కేవీకే ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన్ కేంద్ర రామగిరి ఖిల్లా ఆధ్వర్యంలో పెరటి కోడిపిల్లలు(అసిల్) రైతులకు పంపిణీ చేశారు. ఇక్కడ కేవీకే పశు విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కే అర్చన, శాస్త్రవేత్తలు వై వెంకన్న, భాస్కరరావు, కిరణ్ పెళ్లి, బీ నరేశ్, ఆశ్రీ, స్రవంతి, తదితరులు ఉన్నారు.

జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్27: స్కూల్ గేమ్ ఫెడరేషన్ పెద్దపల్లి జోనల్ స్థాయి పోటీల్లో వెన్నంపల్లి విద్యార్థులు ప్రతిభ చూపారని హెచ్ఎం రాజేశ్వర్ తెలిపారు. ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థులు తన్మేస్రీ, అజయ్, జీవన్, చరణ్, సాజిత, గంగాభవాని, సల్మా, రామ్‌చరణ్, రిషిత్, నవహర్షిత్, చరణ్, ప్రణవి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంఈవో మహేశ్ వారిని అభినందించారు.

అలరించిన కళోత్సవాలు

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 27: రాష్ట్ర విద్యాపరిశోధన సంస్థ ఆధ్వర్యంలో 9 వతరగతి విద్యార్థులకు నిర్వహించిన నైపుణ్యకళోత్సవాలు అలరించాయి. జిల్లా స్థాయిలో పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలువగా, ఎంఈవో సురేందర్‌కుమార్ బహుమతులు అందజేశారు. ఇక్కడ సీఆర్పీలు బాలసాని వెంకటేశం, సుధాకర్, నరేశ్, టీచర్లు ఉన్నారు.

ఇనుముల సతీశ్‌కు ఊరట

మంథని, సెప్టెంబర్ 27: మంథని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీశ్‌పై నమోదైన కేసులపై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని పోలీస్‌శాఖకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయనకు ఊరట లభించింది. పిటిషనర్‌పై నమోదైన నాలుగు ఎఫ్ఐఆర్‌లపై తుది ఆదేశాలు వెలువడే వరకు దర్యాప్తు నిలిపి వేయాలని పోలీస్‌శాఖకు జస్టిస్ విజయ్ సేనారెడి ఆదేశాలు జారీ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణను అడ్డుకోవాలని నిరసన

ఓదెల, సెప్టెంబర్ 27: జీలకుంట అంబేద్కర్ చౌరస్తాలోని వినాయక మండపం కూల్చివేసి ఆక్రమణకు పాల్పడున్న రాజయ్య ఆగడాలకు అడ్డుకోవాలని కోరుతూ స్థానిక దళితులు శుక్రవారం నిరసన చేపట్టారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ అశోక్‌రెడ్డి, తహసీల్దార్ యాకన్న, ఎంపీవో షబ్బీర్‌పాషా, అధికారులు విచారణ చేపట్టారు.

అప్పన్నపేటలో పత్తిపంట ధ్వంసం

- కెనాల్ భూమి కబ్జా చేశావంటూ తొలగించిన ఎస్సారెస్పీ అధికారులు
- రైతు లబోదిబో

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 27: ఎస్సారెస్పీ కెనాల్ భూమి కబ్జా చేశావంటూ చేతికి వచ్చిన పత్తిపంటను అధికారులు ధ్వంసం చేసిన ఘటన అప్పన్నపేటలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన అడుప సత్యనారాయణకు గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాల్వ వెంట సర్వేనంబర్ 783/1లో 1.22 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో సత్యనారాయణ తండ్రి రాజేశం దశాబ్దాలుగా వ్యవసాయం చేస్తున్నాడు. అయితే రెండ్రోజుల కింద ఎస్సారెస్పీ అధికారులు వచ్చి ముందస్తు సమాచారం, నోటీసు ఇవ్వకుండా విరగకాసిన పత్తి చెట్లను తొలగించడంతో లబోదిబోమంటున్నాడు.

కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ నాయకుడి చేరిక నిలిపివేత

ముత్తారం, సెప్టెంబర్ 27: హరిపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మెంగాని తిరుపతి మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా, ఒక్క రోజులోనే ఉమ్మడి గ్రామ పంచాయతీ క్షేత్ర స్థాయి నాయకులు, కార్యకర్తల, ప్రజాప్రతినిధుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని ఆయన చేరికను నిలిపివేసినట్లు కాంగ్రెస్ మండల శాఖ వివరించింది. అయితే మంత్రి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన తిరుపతిని మండల శాఖ నిలిపివేసినట్లు ప్రకటించడంలో ఆంతర్యమేంటని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు.

కలిసికట్టుగా పనిచేద్దాం

కమాన్‌పూర్, సెప్టెంబర్ 27: రైతుల శ్రేయస్సు కోసం కలిసికట్టుగా పని చేద్దామని పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో శుక్రవారం పాలకవర్గం సమావేశం నిర్వహించగా, పలు విషయాలపై సమీక్షించారు. ఇక్కడ కార్యదర్శి తిమ్మరాజు సంతోష్, వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్లు వైనాల రాజు, గుండేటి శ్రీమూర్తి, నర్సింగం, నరేశ్, చంద్రయ్య, లక్ష్మి ఉన్నారు.

రూపాయికే అంత్యక్రియలు జరిపించండి

కోల్‌సిటీ, సెప్టెంబర్ 27: నగరపాలక సంస ఆధ్వర్యంలో శ్మశాన వాటికలో ఉచితంగా అంత్యక్రియలు జరిపించాలని 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మేయర్ అనిల్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బల్దియా ఆధ్వర్యంలో ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించేవారనీ, ఇప్పుడు రూ.30వేల వరకు వసూలు చేయడం దారుణమన్నారు. కేసీఆర్ హయాంలో సాధ్యమైనప్పుడు ఇప్పుడెందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

ఓదెల, సెప్టెంబర్ 27: కొలనూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు జిల్లా స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం నిట్టూరు యేసుదాస్ తెలిపారు. సుల్తానాబాద్ మండల రేగడిమద్దికుంట హైస్కూల్‌లో జరిగిన డివిజన్ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు వివరించారు. షాట్‌పుట్ అండర్–14లో రేండ్ల సౌమ్య అండర్–17లో శ్రావ్య, డిస్కస్‌త్రో అండర్–17లో అశ్విత ఎంపికైనట్లు తెలిపారు.

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 27: గర్రెపల్లిలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్–17 బాలుర విభాగంలో చరణ్, అజయ్, అక్షయ్, అండర్–14 విభాగంలో సాకేత్, అండర్–17బాలికల విభాగంలో అక్షిత, సమ్మక్క, అండర్–14 విభాగంలో చంద్రకళ, సహస్ర, కబడ్డీ అండర్–14 బాలికల విభాగంలో చంద్రకళ, డిస్కస్‌త్రో అండర్–17 బాలికల విభాగంలో అక్షిత, అక్షిత, బాలుర విభాగంలో అజయ్ జిల్లా స్థాయికి ఎంపిక కాగా, హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు అభినందించారు.

వాస్తవ లాభాల్లో వాటా చెల్లించాలి

రామగిరి సెప్టెంబర్ 27: సింగరేణిలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాల నుంచి 33శాతం వాటా కార్మికులకు చెల్లించాలని బీఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ పిలుపు మేరకు శుక్రవారం ఆర్జీ–3 జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం పర్సనల్ మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ఇక్కడ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, నాయకులు పొన్నమనేని వేణుగోపాలరావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, మాదాసి రవీందర్, కేంద్ర కార్యదర్శి, ఏరియా ఉపాధ్యక్షులు ప్రసాద్, రౌతు రమేశ్, ఏరియా కార్యదర్శి, ఎర్రవెల్లి రాణి, గోగుల విద్యాసాగర్, స్వామి, శ్రీనివాస్, జానీ మియా, సంతోష్, కృష్ణ ఉన్నారు.

మిషన్ శక్తిపై అవగాహన

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 27: పెద్దపల్లి గీతాంజలి హైస్కూల్‌లో జిల్లా మహిళా సాధికారికత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తిపై బాలికలకు జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, ఫైనాన్స్ లిట్రసి సంధ్యారాణి అవగాహన కల్పించారు. ఇక్కడ మహిళా సాధికారిత కేంద్ర సభ్యురాలు సంధ్యారాణి, స్కూల్ హెచ్ఎం రాజ్‌కుమార్, పీఈటీ పావని, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఉపాధి కల్పించాలని కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి/ అంతర్గాం, సెప్టెంబర్27: మేము అనాథలం.. నర్సింగ్ పూర్తి చేశాం.. రామగుండం మెడికల్ కళాశాల లేదా ప్రభుత్వ దవాఖానల్లో ఉద్యోగం కల్పించండి.. అంటూ కలెక్టర్ కోయ శ్రీహర్షను అంతర్గాం మండలం లింగాపూర్‌కు చెందిన కవలలు ధర్మారం శివాని, శిల్పాని వేడుకున్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వారి స్థితిగతులను వివరించారు. తమకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

సమష్టి కృషితో సంస్థ అభివృద్ధికి తోడ్పడాలి

రామగిరి సెప్టెంబర్ 27: కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు సమష్టి కృషితో సింగరేణి అభివృద్ధికి తోడ్పడాలని ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు సూచించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎంవీటీసీలో 48రోజుల శిక్షణ పూర్తయిన 27మంది డిపెండెంట్లకు శుక్రవారం జీఎం కార్యాలయంలో ఉద్యోగ ఉత్తర్వులు అందజేశారు. ఇక్కడ ఆర్జీ–3 ఎస్‌వోటూ జీఎం బీ సత్యనారాయణ, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, ఎంవీటీసీ మేనేజర్ మల్లన్న, సీనియర్ పీవో పీరాజేశం, జూనియర్ అసిస్టెంట్ క్రాంతికిరణ్ ఉన్నారు.

సకాలంలో సర్టిఫికెట్లు జారీ చేయాలి

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్27: మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి వెంటనే సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆర్డీవో గంగయ్య అధికారులకు సూచించారు. తహసీల్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఇక్కడ తహసీల్దార్ వకీల్, డీటీ శంకర్, ఆర్ఐలు రాజేందర్, అజీమ్ ఉన్నారు.

మారుపేర్ల బాధితుల పోస్టుకార్డు ఉద్యమం

గోదావరిఖని, సెప్టెంబర్ 27: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి సింగరేణి మారుపేర్ల బాధితులు పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. శుక్రవారం పట్టణంలో సూర్యనగర్ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద పోస్టుకార్డులో కార్మిక వారసులుగా మారుపేర్లతో పడుతున్న ఇబ్బందులను పేర్కొని పోస్టు చేశారు. ఇక్కడ ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు, ములుగూరి మహేశ్, నాగుల శివకుమార్, సుందిల్ల సూర్య, కుమ్మరి నాగార్జున, మారుపేర్ల బాధితులు ఉన్నారు.

హామీల అమలు ఇంకెప్పుడు?

రామగిరి, సెప్టెంబర్27: ఎన్నికల ముందు ఊదరగొట్టిన హామీలు ఇంకెప్పుడు అమలు చేస్తారని మంత్రి శ్రీధర్‌బాబును బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శెంకేసి రవీందర్ ప్రశ్నించారు. సెంటినరీకాలనీలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో సాండ్ టాక్సీని రద్దుచేయించి, స్థానికుల అవసరాలకు ఇసుకను ఉచితంగా తీసుకవెళ్లడానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. మరీ ఆ హామీ ఇక్కడెందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ పూరి సత్యనారాయణ, ఆర్‌బీఎస్ మాజీ అధ్యక్షుడు కుమార్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ ధర్లు రాజసంపత్, నాగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడిషనల్ డీజీపీని కలిసిన సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 27: బెటాలియన్స్ అడిషనల్ డీజీపీ సం జయ్‌కుమార్ జైన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీజీఎస్‌పీ 13వ బెటా లియన్ గుడిపేట మంచిర్యాల సందర్శనకు అడిషనల్ డీజీపీ విచ్చేయ గా, సీపీ కలిసి పూల మొక్క అందజేశారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, Smt Syed Mubeena Sulthana Wife of Syed Khaja, Age 43 years, Occ: Business, H.No. 3-3-58, Sagar road, Peddapalli-505172, All that part and parcel of R.C.C. Rooofed House bearing H.No. 3-3-58 (part) Admeasuring 78.82 Sq.yards to 65.90 Sq.metres out of which the plinth Area of R.C.C. in the Ground Floor is 343 Sq.Feets, Bounded by, లో కల ఈ హద్దులు.

NORTH: House of Haseena Begum
SOUTH: Joint Way
EAST: House of Haseena Begum
WEST: H.No. 3-3-58 (part) of Donor

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన (3) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, శ్రీ దరంగుల్ల శ్రావణ్ కుమార్ తండ్రి. రాజేశం, వయస్సు 22 సం, వృత్తి: బిజినెస్, H.No. 4-221/3, కన్నాల గ్రామం, పాలకుర్తి మండలం, జిల్లా పెద్దపల్లి, 505187, ఘన్ శ్యామ్ దాస్‌నగర్ H/o కన్నాల గ్రామము (కోడ్ నెంబరు 2008011) యందలి R.C.C. కప్పుగల ఇల్లు నెం. 9-35, విస్తీర్ణం 662.66 చ.గ.లు సరియగు 554.06 చ.మీ గల స్థలములో (15) సం. క్రితం నిర్మించబడిన 750 చ.అ. ఆర్‌సిసి కప్పు గల ఇంటికి ప్లాను జతపరిచిన ప్రకారం, లో కల ఈ హద్దులు.

ఉత్తరం: డి. అనిల్ గారి ఖాళీ స్థలం
దక్షిణం: డి. సంపత్ గారి ఖాళీ స్థలం
తూర్పు: రోడ్డు
పడమర: యు. రాజు గారి ఖాళీ స్థలం

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

LOST

★Potti Vinod, S/o. Yellaiah, H.No. 9-9, R/o Avunoor, Musthabad mandal, Rajanna Sircilla Dist. my passport No. P5890543 Lost by travelling any one found call me: 9391315002.
NTK-000

LOST

★Busa Ravi Narayana, S/o. Busa Narayana Rajaiah, H.No. 1-9-438/1, Ramnagar, Mandal & Town, Metpally, Dist. Jagityala my passport No. K6888521 passport cover Fell somewhere on the way, we request that those found can kindly Information, Cell: 90820 76823.
NTK-333487

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189